# బీజేపీకి అవకాశం ఇవ్వండి

- పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దశమంతరెడ్డి

**జనగామ:** జనగామ నియోజకవర్గం సంపూర్ణ అభివృద్ధి సాధించేలా ఈసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ అభ్యర్థి ఆరుట్ల దశమంతరెడ్డి కోరారు. పట్టణంలోని 16, 17వ వార్డుల్లో పట్టణ యూత్ నాయకుడు సంపత్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దశమంతరెడ్డి మాట్లాడారు. స్థానికుడిగా తనను నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలని కాంక్షించారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా చేయించడంలో ప్రధాన పాత్ర పోషిస్తానని చెప్పారు. జనగామలోని 30 వార్డుల్లో మౌలిక వసతుల కల్పన కోసం చొరవ తీసుకుంటానని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సిటీ స్కాన్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చి పేదల ఆర్థిక భారాన్ని తగ్గిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. క్వింటా ధాన్యానికి రూ.3100లు మద్దతు ధర ఇచ్చిన ఘనత బీజేపీకే దక్కుతుందని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో కేంద్రం వాటా భారీగా ఉందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం కేవలం మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.


జనగామ: ఇంటింటా ప్రచారం చేస్తున్న దశమంతరెడ్డి

### బీజేపీతోనే అభివృద్ధి, సంక్షేమం

**మద్దూరు(హుస్నాబాద్):** బీజేపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని ఆ పార్టీ జనగామ అభ్యర్థి ఆరుట్ల దశమంతరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. సీఎం కేసీఆర్ కొత్త రేషన్‌కార్డులు, నిరుద్యోగ భృతి ఇవ్వలేదని మండిపడ్డారు. పేదల సొంతింటి కల నెరవేర్చలేదన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోకు ఉదయ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌తోనే తండాలకు గుర్తింపు



**నర్మెట:** సీఎం కేసీఆర్‌తోనే తండాలకు గుర్తింపు లభించి గ్రామ పంచాయతీలుగా రూపుదిద్దుకున్నాయని ఆర్టీఐ మాజీ కమిషనర్ గుగులోత్ శంకర్ నాయక్ అన్నారు. బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతూ మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్‌తో కలిసి ఆయన మాట్లాడారు. గిరిజనుల పట్ల కాంగ్రెస్ చిన్నచూపు చూస్తోందని రేవంత్‌రెడ్డి మాయమాటలు నమ్మి మోసపోవద్దని గతంలో 11 సార్లు ఓట్లు వేసి గెలిపించినా అభివృద్ధి శూన్యమని అన్నారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కేసీఆర్ కల్పించాడని, బంజారా భవన్ ఏర్పాటు, రూ. 20 లక్షలతో విదేశీ విద్యను అందించారని ఆత్మగౌరవంతో ఒక్కతాటిపైకి వచ్చి కేసీఆర్‌ను మూడవ సారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కున్సోత్ జయరాం నాయక్, కొర్ర రాజ్ కుమార్, కృష్ణ, రామస్వామి, బాలనర్సు, పులి రాజు పాల్గొన్నారు.

# అందరివాడు కేసీఆర్


జనగామ: ఆర్యవైశ్య సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి


జనగామ: పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న పల్లా

- మూడో సారి ఆశీర్వదించండి
- బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**జనగామ:** ప్రత్యేక రాష్ట్రంలో అన్ని కులాలు, మతాలకు సమప్రాధాన్యతను ఇస్తూ దేశంలోనే తెలంగాణకు ప్రత్యేకత తీసుకొచ్చిన అందరివాడు కేసీఆర్‌ను మూడోసారి సీఎంగా ఆశీర్వదించాలని బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. జనగామ పట్టణంలో సోమవారం వివిధ ఫంక్షన్ హాళ్లలో నిర్వహించిన ఆర్యవైశ్య, మున్నూరుకాపు, పిట్టల సంఘం, హమాలీ వర్కర్లు, పద్మశాలీ, దళిత కమ్యూనిటీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో సంక్షేమం, అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే బీఆర్‌ఎస్ కారుగ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రం శామీర్‌పేట ఉషోదయ ఫంక్షన్ హాల్‌లో కాలియా చిట్టిబాబు ఆధ్వర్యంలో జరిగిన నక్కపిట్టల సంఘం కులస్తుల సమ్మేళనంలో పల్లా మాట్లాడారు. సంచార జాతికి చెందిన పిట్టల సంఘం తనకు మద్దతు తెలుపడం సంతోషంగా ఉందన్నారు. అన్ని గ్రామాలు తిరిగి సమస్యలు ఒంటబట్టించుకున్నా, గెలిచిన తర్వాత వచ్చే నెల నుంచి ఒకొక్కటిగా పరిష్కరిస్తామన్నారు.

రాజకీయంగా ఆర్యవైశ్యులకు అధిక ప్రాధాన్యం కల్పిస్తున్న పార్టీ బీఆర్‌ఎస్ ఒక్కటే అని పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. జనగామ సూర్యపేట రోడ్డులోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ఆర్యవైశ్య సమ్మేళనంలో టూరిజం మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఆర్యవైశ్య మిత్రుల్లో కూడా పేదవారు ఉన్నారని, ఆ కుటుంబాలకు ఎటువంటి సహాయం అవసరం ఉన్నా తమ వద్దకు నేరుగా రావచ్చన్నారు. విద్య, ఉపాధి కోసం ఫ్యాక్టరీలు తీసుకు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తూ ఆర్యవైశ్యులకు ఆర్థిక భరోసో కల్పించేలా చూస్తామని తెలిపారు. శ్రీనివాస్ మాట్లాడుతూ నీతి, నిజాయితీకి కేరాఫ్ అడ్రస్ వాసవీమాత బిడ్డలు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటారన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య, సంఘ ప్రతినిధులు పజ్జూరి గోపయ్య, జైన రమేష్, బిజ్జాల నవీన్‌గుప్తా, గట్టు వెంకటేశ్వర్లు, పోకల శివుడు, గంగిశెట్టి ప్రమోద్ కుమార్, గందె వేణు, పిన్నా ఉపేందర్, కొత్తపల్లి కాశీపతి, మాశెట్టి వెంకన్న తదితరులు ఉన్నారు. ఉషోదయ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పద్మశాలీల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలువాలని పిలుపునిచ్చారు. పద్మశాలీ కులస్తులు మరింత ఆర్థికాభివృద్ధి సాధించేలా ప్రత్యేక ఫోకస్ సారిస్తామన్నారు. పద్మశాలీల ఆత్మగౌరవం కోసం భవనం నిర్మాణం చేపట్టేందుకు ఎకరం భూమితో పాటు రూ.1 కోటి నిధులు మంజూరు చేసి త్వరలోనే పనులు పూర్తిచేసి అప్పగిస్తామని పేర్కొన్నారు. నేతన్నల కోసం పనిచేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వడ్లకొండ ఎస్‌ఆర్ గార్డెన్‌లో ఆకుల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన మున్నూరు కాపు ఆత్మీయ సమేళనంలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యతో కలిసి పల్లా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సారి జరుగుతున్న ఎన్నికల్లో మూడో సారి కేసీఆర్‌ను ఆశీర్వదించాలని, మూన్నూరు కాపు బంధువులకు అండగా ఉంటామన్నారు. విజయఫంక్షన్ హాల్లో జరిగిన ప్రైవేట్ టీచర్ల ఆత్మీయ సమ్మేళనంలో రాజేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనగా, టీపీటీఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు షేక్ షబ్బీర్ అలీ, ఉపాధ్యక్షుడు శివరాజ్, జిల్లా అధ్యక్షులు ఎండి అన్వర్, సంఘ ప్రతినిధులు బీఆర్‌ఎస్‌కు వారు సంపూర్ణ మద్దతు పలికారు.


జనగామ: నక్కపిట్టల సంఘం ఆత్మీయ సమ్మేళనంలో..

### వడ్డెరలు అన్ని రంగాల్లో రాణించాలి

**బచ్చన్నపేట:** మారుతున్న కాలానికి అనుగుణంగా వడ్డెరలు అన్ని రంగాల్లో రాణించేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీనిధి గార్డెన్‌లో వడ్డెర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాత్రి రాజనర్సయ్య అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పల్లా పాల్గొని మాట్లాడారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలుమల్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్, జిల్లా అధ్యక్షుడు శివరాత్రి రాజు, మండల అధ్యక్షుడు శివరాత్రి రాజు పాల్గొన్నారు.

### అభివృద్ధికి పట్టం కట్టండి

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సీఎం కేసీఆర్ అభివృద్ధి చేస్తున్నారని, జనగామ అభివృద్ధికి పాటు పడే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన సతీమణి నీలిమ కోరారు. మండలంలోని పోచన్నపేటలో ఆమె ఇంటింటి ప్రచారాన్ని చేశారు.


బచ్చన్నపేట: వడ్డెరల సమావేశంలో..

అనంతరం మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నారని, మరింత అభివృద్ధి కావాలంటే ముచ్చటగా మూడోసారి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీటీసీ మామిడి అరుణ, కంసాని మహేందర్‌రెడ్డి, మమత, కావ్యశ్రీ, రాధ, సిద్ధారెడ్డి, ఫిరోజ్, కిష్టయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

### పల్లాతోనే అభివృద్ధి సాధ్యం

**బచ్చన్నపేట:** పల్లా రాజేశ్వర్‌రెడ్డితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు.

### పల్లా గెలుపు పక్కా..

**నర్మెట:** ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని, పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు పక్కా అని పీఏసీఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర నాయకుడు ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు చింతకింది సురేష్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని రజక కమ్యూనిటీ భవనంలో సంఘం నాయకులు, ఇంటింటి ప్రచారంలో భాగంగా పలుగ్రామాలకు చెందిన 50 మంది ఇతర పార్టీల వారు సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరిన సందర్భంగా వారు మాట్లాడారు.

### బీఆర్‌ఎస్‌కే మా మద్దతు

**చేర్యాల(సిద్దిపేట):** పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మద్దతు ప్రకటిస్తున్నట్లు బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు తెలిపారు. పట్టణ శివారులోని ఓ ఫంక్షన్ హాల్‌లో బీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి ముస్త్యాల గణేష్ అధ్యక్షతన కార్మికుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన పదేళ్ల పాలనలో కేసీఆర్ సర్కారు కార్మికుల సంక్షేమానికి ఎంతో కృషి చేసిందన్నారు. సమావేశానికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమ హాజరై పల్లా గెలుపుకు కృషి చేయాలని కోరారు. మూడు మండలాల అధ్యక్ష కార్యదర్శులు కంతుల రాజు, ఎక్కల్దేవి మల్లేశం, మల్లారం బాబు, ఒరుగంటి బాబు, కొలిపాక మధు, సలీం, నర్సింహులు, సుభాని, తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి.. అభివృద్ధి చేస్తా..


జనగామలో గ్యారంటీ స్కీంలను వివరిస్తున్న కొమ్మూరి


జనగామ: ఇంటింటా ప్రచారం చేస్తున్న ప్రతాప్‌రెడ్డి

- ముంపు ప్రాంత కాలనీలకు శాశ్వత విముక్తి
- అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మిస్తా
- కాంగ్రెస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

**జనగామ:** ప్రజలు ఈసారి జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆదరించి గెలిపిస్తే జనగామ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 1, 9, 16 వార్డులతో పాటు ప్రధాన కూడళ్లలో కొమ్మూరి కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తూ గడపగడపకు ప్రచారం చేపట్టారు. ఆయనకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కొమ్మూరి మాట్లాడుతూ గతంలో చేర్యాల ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తాను చేసిన అభివృద్ధి తప్ప, ప్రస్తుత పాలకులు చేసింది ఏమీ లేదన్నారు. ప్రజల ఆదరాభిమానాలతో జనగామ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలుపుతామని తెలిపారు. ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా తనను ఆదరించి, స్థానికేతరులను ఓడించాలన్నారు. జనగామ రంగప్ప చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది, వర్షాకాలంలో రంగప్ప చెరువు మత్తడి నీటితో ముంపునకు గురయ్యే కాలనీలకు శాశ్వత విముక్తి కలిగించి ప్రజల కష్టాలను తొలగిస్తామమని అన్నారు. స్వచ్ఛ పట్టణంగా ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిపేలా అండర్ డ్రెయినేజీ నిర్మాణం చేపడుతామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీ స్కీంలను వర్తింప జేసి నియోజకవర్గంలోని మండలాలు, గ్రామాలు, తండాల వారిగా అవసరమైన అభివృద్ధి ప్రణాళికలను తయారు చేసి రూపురేఖలు మారుస్తామని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు చెప్పే మోసపూరిత మాటలు నమ్మి, ఓటు వేస్తే గోస పడక తప్పదన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టింది ఏమీలేదని విమర్శించారు. ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి గడిచిన ఎనిమిదేళ్లుగా జనగామకు ఒక్క పైసా ఎందుకు ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా చేసే దిశగా చొరవ తీసుకుంటామని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తామన్నారు.


జనగామ: బైక్ మెకానిక్ షాపులో రిపేరు చేస్తూ ఓటు అడుగుతున్న కొమ్మూరి

### హైకోర్టు న్యాయవాదుల మద్దతు..

కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి మద్దతుగా హైకోర్టు న్యావాదులు ఆనంతుల రవీందర్, రాపర్తి వెంకటేష్ గౌడ్, రమేష్ చంద్రతో పాటు హైకోర్టు కాంగ్రెస్ లీగల్ సెల్ అడ్వకేట్లు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాగా, జనగామ మండలం ఎల్లంల గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఎర్ర వినోద్ కుమార్ తోపాటు 20 మంది నాయకులు కొమ్మూరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి కండువా కప్పి స్వాగతించారు. కార్యక్రమంలో నాయకులు చెంచారపు శ్రీ నివాస్ రెడ్డి, వేమళ్ళ సత్యనారాయణ రెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, కంచ రాములు, చారబుడ్ల రాందయాకర్ రెడ్డి, మేడ శ్రీనివాస్, వంగాల మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, గంగ రబోయిన మల్లేష్, ఆలేటి సిద్దిరాములు, శ్రీనివాస్, నర్సింగరావు, అరుణ విజ య్ కుమార్, ముస్త్యాల చందర్, గాదెపాక రాంచందర్, బనుక శివరాజ్ యాదవ్, అన్వర్, కరుణాకర్ రెడ్డి, మంగ సత్యం, మహేందర్ రెడ్డి, శ్రీశైలం, రంగ రాజు ప్రవీణ్, పట్వారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


కొమ్మూరికి బొట్టుపెట్టి ఆశీర్వదిస్తున్న మహిళ

### అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు

**మద్దూరు(హుస్నాబాద్):** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కుమార్తె ప్రియాంకరెడ్డి అన్నారు. ధూళ్మిట్ట మండలంలోని బెక్కల్‌లో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పదేళ్ల పాలనలో సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని పేర్కొన్నారు. స్థానికుడైన కొమ్మూరికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు దాసరి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి రూ.2 లక్షల విరాళం

**చిల్పూరు:** మండలంలోని పల్లగుట్టలో రేణుకా ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు తండ్రి జ్ఞాపకార్థం రూ. 2 లక్షల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు చిర్ర నాగరాజు, బత్తిని శ్రీను, చల్లారపు శ్యాంసుందర్‌రెడ్డి, చిర్ర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆదరిస్తే అభివృద్ధి చేస్తా..

**బచ్చన్నపేట:** తనను ఆదరించి జనగామ ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఇండియన్ ప్రజాబంధు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గంధమల్ల ఇస్తారి అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ మేనిఫెస్టో పత్రాలను అందరికి పంపిణీ చేసి వాటి గురించి వివరించారు.

## సమస్యల పరిష్కారానికి పోరాటం : సీపీఎం

**బచ్చన్నపేట:** రాష్ట్రంలో ఎక్కడ సమస్యలు ఉన్నా వాటి పరిష్కారం కోసం పోరాడేది సీపీఎం అని ఆ పార్టీ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భూర్జువా పార్టీలు తమ స్వలాభాల కోసం మాత్రమే పనిచేస్తాయని స్వలాభం చూసుకోని సీపీఎంకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బెల్లం కొండ వెంకటేష్, నర్సింహులు, శ్రీనివాస్, బాబు, అశోక్, ఎల్లయ్య, సుగుణమ్మ, పార్వతమ్మ, అండాలు, రేవతి పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుల ప్రచారం

**రఘునాథపల్లి:** వర్గీకరణ ఆశయాలను నెరవేర్చే బీజేపీకి ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని ఆ సంఘం ఇన్‌చార్జ్ దర్శనాల రవి అన్నారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని కంచనపల్లి, గబ్బెట, కోడూర్ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బీజేపీ అభ్యర్థి గుండె విజయరామారావుకు మద్దతుగా కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మచ్చ అబ్బయ్య, సుంచు సురేందర్, సింగపురం అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**స్టేషన్‌ఘన్‌పూర్:** ట్రాక్టర్ ట్రాలీ ట్యాంకర్‌తో జాతీయ రహదారి వెంట ఉన్న చెట్లకు నీరు పోస్తుండగా వాటర్ ట్యాంకర్‌ను లారీ వెనుక నుంచి ఢీకొట్టడంతో బెజ్జం రమేశ్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని రాఘవాపూర్‌లో సోమవారం చోటు చేసుకుంది. వివరాలిలా.. రాఘవాపూర్‌కు చెందిన బెజ్జం రమేశ్ జాతీయ రహదారి వెంట ఉన్న చెట్లకు ట్రాక్టర్ వాటర్ ట్యాంకర్‌తో నీరు పోస్తుండగా హైదరాబాద్ నుంచి హనుమకొండకు వెళ్తున్న లారీ ట్రాక్టర్ ట్యాంకర్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రమేశ్‌కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు.

### ఛాగల్లులో..

సూర్యపేటకు చెందిన రూపగాని నర్సింహ మండలంలోని ఛాగల్లులో ట్రాక్టర్ ట్యాంకర్‌తో రహదారి వెంట ఉన్న చెట్లను నీరు పోస్తుండగా వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో నర్సింహకు తీవ్ర గాయాలు కాగా లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులిద్దరినీ చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు.

# కాంగ్రెస్ హామీలు నమ్మి మోసపోవద్దు


సముద్రాలలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి


ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి 'కడియం'

**స్టేషన్‌ఘన్‌పూర్:** కాంగ్రెస్ నాయకుల హామీలు నమ్మి ప్రజలు మోసపోవద్దని బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి తెలిపారు. మండలంలోని సముద్రాల, ఇప్పగూడెం గ్రామాల్లో సోమవారం రాత్రి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే రాజకీయాలకు అతీతంగా అన్ని గ్రామాలను అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. ఏ పార్టీలో, ఏ భావాలున్నా గ్రామానికి, ప్రజలకు ఏ పార్టీ మంచి చేస్తుందని ఆలోచించాలని ప్రజలకు సూచించారు. గతంలో తాను భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు దేవాదులకు రూపకల్పన చేయగా ప్రస్తుతం ఆ ప్రాజెక్టు నియోజకవర్గంలోని లక్ష ఎకరాలకుపైగా సాగునీరు అందిస్తోందని చెప్పారు. స్వరాష్ట్ర ఏర్పాటు అనంతరం జరిగిన అభివృద్ధిని చూడాలని తెలిపారు. సరిపడా సాగునీరు, ఉచిత కరెంటు, రైతుబంధు, రైతుబీమా తదితర పథకాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి పాలకుర్తి వరకు డబుల్ రోడ్డు సెంట్రల్ లైటింగ్‌తో వేయిస్తానని, కాల్వల ద్వారా పంటలకు సరిపడా సాగునీరు అందిస్తానని అన్నారు. అర్హులందరికీ పక్కా ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు బెలిదె వెంకన్న, ఇప్పగూడెం సర్పంచ్ జక్కుల పరశురాములు, నాయకులు తోట వెంకన్న, అజయ్‌రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, ఇమ్మడి ప్రసాద్, వీరగోని రాజు, మందపురం ఎల్లగౌడ్, చట్ల యాకయ్య, రాజు, పల్లె రవీందర్, రాంనర్సయ్య, రాజశేఖరెడ్డి పాల్గొన్నారు.


ప్రచారంలో పాల్గొన్న కడియం కుమార్తెలు

### కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు

**ధర్మసాగర్:** కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయమాటలు ప్రజలు నమ్మొద్దని స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని తాటికాయల గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ కాదని, తెలంగాణ ప్రజలు కొట్లాడి రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. ఒక్కసారి అవకాశం కల్పించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

### బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి

**చిల్పూరు/జఫర్‌గఢ్:** సుపరిపాలన అందించే బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి కూతుర్లు డాక్టర్ కావ్య, దివ్య, రమ్య కోరారు. చిల్పూరు మండల కేంద్రంలో, జఫర్‌గఢ్ మండలంలోని కూనూరులో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ, చిల్పూరు ఆలయ కమిటీ చైర్మన్లు కృష్ణారెడ్డి, శ్రీధర్‌రావు, ఎంపీపీ సరిత బాలరాజు, రాజ్‌కుమార్, పిట్టల మహేందర్, గనగోని రమేశ్, నారగోని రాజు, ఉట్కూరి సునయ్, పల్లెపాటి జైపాల్‌రెడ్డి, గడ్డం ధనుంజయ పాల్గొన్నారు.

### 'కడియంకే మద్దతు'


కారుగుర్తుకు ఓటేయాలని కోరుతున్న కుమార్‌గౌడ్

**చిల్పూరు:** కడియం శ్రీహరికే మత్స్యకారుల మద్దతు ఉంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నీల రాజు తెలిపారు. మండల కేంద్రంలోని ముదిరాజ్, మత్స్యకార్మికులు శ్రీహరిని కలిసి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కండ్లకోలు శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ అలుగు అశోక్, నాయకులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌ను గెలిపించండి

**లింగాలఘణపురం:** కేసీఆర్ మరోసారి సీఎం చేసేందుకు బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని గెలిపించాలని ఎంపీపీ జయశ్రీ కోరారు. మండలంలోని కుందారంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొని హమాలీలతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను వివరించారు.

### లక్ష్మీతండా..

**రఘునాథపల్లి:** కాంగ్రెస్ మోసపూరిత మాటలను నమ్మి మోసపోవద్దని బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.కుమార్‌గౌడ్ సూచించారు. లక్ష్మీతండా, దర్గతండాలో మాజీ వైస్ ఎంపీపీ మల్కాపురం లక్ష్మయ్య, తిప్పారపు రమ్య, స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నర్సింహ, మహేందర్, రవీందర్ ఉన్నారు.


**FORMAT C-1**

**DICLARATION ABOUT CRIMINAL CASES**

(As per the Commissioner's directions issued in pursuance of the Order dated 13-02-2020 of the Hon'ble Supreme Court in Contempt petition © no. 2192 of 2018 in WP (C) 536 of 2011)

Name & Address of Candidate : **ARUTLA DESHAMANTHA REDDY**
H.No. 4-3-13/13, Opp. Jubilee Function Hall, Dist. Jangaon - 506167

Name of Political Party : **BHARATIYA JANATHA PARTY.**

Name of Election : Telangana State Legislative Assembly-2023

Name of the Constituency : Jangaon - 98

I Arutla Deshamantha Reddy (Name of the candidate), a candidate for the above mentioned election, declair for public information the following details about my Criminal and Antecedents.

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of the Court | Case No. & Dated | Status of Case | Section(S) of Acts concerned and brief description of Offence(S) |
|---|---|---|---|---|
| 1 | PRLJF CM CC 274/2016 JANGAON | 162/2016 SHO Jangaon | Pending | U / Sec 147,341,436,120, B(1), 353, r/w 149 IPC Sec 344 of PDPP Act Sec 7 (1) (a) CLA Act 1932. Public property damage |
| 2 | CC 410/ 2016 PRLJF CM JANGAON | 170/2016 SHO Jangaon | Pending | U / Sec 147,341,342,353, r/w 149 IPC. Obstructing Government Functions |
| 3 | CC 100/2011 Add JFCM Jangaon Trance for Siddipet Court | 119/2011 PS Cherial | Pending | U / Sec 353,341 r/w 34 IPC. Obstructing Government Functions |

**(B) Details about cases of conviction for criminal Offences**

| S.No. | Name of court & date(s) Of orders(s) | Description of offence(s) & punishment imposes | Maximum Punishment imposed |
|---|---|---|---|
| | NA | NA | NA |
| | NA | NA | NA |
| | NA | NA | NA |